వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 27: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను వచ్చే నెల 9 నుంచి, ఎంఈ/ఎంటెక్ (ఏఐసీటీఈ) కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండో సెమిస్టర్ పరీక్షలను వచ్చే నెల 10 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్, జూన్ 27: అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి కోరారు. హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ నగర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం సవరించి 4 లేబర్ కోడ్‌లను తీసుకకొచ్చారని అన్నారు. దీంతో కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు.

వాహనాల తనిఖీలు

మలక్‌పేట, జూన్ 27: నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మలక్‌పేట పోలీసులు గురువారం గడ్డిఅన్నారం చౌరస్తా, మూసారాంబాగ్-అంబర్‌పేట ప్రధాన రహదారిపై పలుచోట్ల తనిఖీలు చేశారు.

ప్రజాసేవకే సంపూర్ణ మద్దతు

- అభివృద్ధి పనులకు సంపూర్ణ మద్దతునిచ్చింది గత ప్రభుత్వమే
- ప్రస్తుత ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- అధికారులపై ప్రజాప్రతినిధుల ప్రశ్నల వర్షం

శంషాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చిత్రంలో అధికారులు ప్రజాప్రతినిధులు

శంషాబాద్ రూరల్, జూన్ 27: సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రజాసేవ చేసేవారికే ప్రజల మద్దతు ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. శంషాబాద్ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. పాలకవర్గ చివరి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంతో పాటు ప్రజలకు సేవచేసే వారికే ప్రజల మద్దతు ఉంటుందని వివరించారు. ఐదేండ్ల క్రితం ఎంపీపీగా, ఎంపీటీసీలుగా, జడ్పీటీసీగా గెలిచిన ప్రజాప్రతినిధులు చివరి సమావేశం వరకు సంబంధిత శాఖల అధికారులతో కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. అందుకోసం గత ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇచ్చిన్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంతకు మందు సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, విద్యుత్, ఇరిగేషన్, రెవెన్యూతో పాటు వివిధ శాఖల అధికారులు మండలంలో జరుగతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో చెరువును పూర్తిగా కబ్జా చేశారని వైస్ ఎంపీపీ నీలం అధికారులను నిలదీశారు. దీంతో పాటు వైద్యశాఖపై చర్చిస్తున్న సమయంలో పెద్దషాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో పని చేసిన డాక్టర్ ప్రభాకర్ విధులకు ఎందుకు హాజరు కావడంలేదని కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా అధికారులను ప్రశ్నించారు. దీంతో పాటు పలు శాఖల పనితీరుపై చర్చించారు. సమావేశంలో జడ్పీటీసీ తన్వి, ఎంపీడీవో మున్ని, వైస్ ఎంపీపీ నీలం, ఎంపీటీసీలు చెక్కల ఎల్లయ్య, యాదగిరి, యాదయ్యగౌడ్, గౌతమి, ఇందిరాదేవి, బుక్క ప్రవీణ్, సరిత, ఎంఈవో రాంరెడ్డి, తహసీల్దార్ నాగమణి, సహకార సంఘాల చైర్మన్ బుర్కుంట సతీశ్, దవణాకర్‌గౌడ్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పొదుపు' తో సమస్యల పరిష్కారం

శంషాబాద్ రూరల్, జూన్ 27: పొదుపు సంఘాలతో ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయని వీరాంజనేయ పొదుపు సంఘం అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామంలో వీరాంజనేయ పొదుపు సంఘం 23వ వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర చోట్ల అప్పులు చేయకుండా పొదుపు సంఘాల్లో తీసుకొని పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. 23 ఏండ్ల క్రితం ఏర్పడిన వీరాంజనేయ పొదుపు సంఘం మండలంలోనే ఆదర్శంగా నిలుస్తూ ఉత్తమ సంఘంగా ఎంపికైన్నట్లు తెలిపారు. పొదుపు సంఘం సభ్యులను సన్మానించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యాక్షుడు తాళ్ల రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింహ, సహాయ కార్యదర్శి రాఘవేంద్రచారి, కోశాధికారి రామకృష్ణ, పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్, గోపాల్, అశోక్, బాల్‌రాజ్‌గౌడ్, సీఈవో రమేశ్, నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పొదుపు సంఘం సభ్యులను సన్మానిస్తున్న అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

ఔటర్ లోపలి గ్రామాల విలీనం వద్దు

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శంషాబాద్ రూరల్, జూన్ 27: ఔటర్ రింగ్ రోడ్డు లోపలి గ్రామాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయవద్దంటూ ఆయా గ్రామాల నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను గ్రేటర్‌లో విలీనం చేయడానికి ప్రతిపాదనాలు చేస్తున్నారని అన్నారు. గ్రేటర్‌లో విలీనం చేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు. గ్రామాలను పంచాయతీలుగానే ఉండే విధంగా చూయాలని ఎమ్మెల్యేను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడుతాని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్‌గౌడ్, మంచర్ల మోహన్‌రావు, శ్రీనివాస్, మంచాల రవి, జగన్‌మోహన్‌రెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

ఎరువుల కేంద్రాన్ని సందర్శించిన చైర్‌పర్సన్

వట్టినాగులపల్లిలోని కేంద్రాన్ని పరిశీలిస్తున్న చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ

మణికొండ, జూన్ 27: ప్రజలు తమ ఇంట్లో చెత్తను తడి, పొడిచెత్తగా వేరు చేసి అందిస్తే ఎన్నో ఉపయోగాలు ఉంటాయని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. వట్టినాగులపల్లిలో డంపింగ్ యార్డులో తడి, పొడి చెత్తతో తయారు చేసే సేంద్రియ ఎరువు కేంద్రాన్ని గురువారం కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్, డీఈ నర్సింహ్మారాజుతో కలిసి పరిశీలించారు. తయారు చేసే విధానం తెలుసుకున్నారు. ఎన్ని రోజులకు ఎరువుగా మారుతుదనే విషయాన్ని సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. పొడి చెత్తను వేరు చేసిన మెటీరియల్స్‌తో సెగ్రిగేషన్ చేసే విధానాలను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఎరువుల తయారీ ద్వారా చెట్లను పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడుందన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ చెత్తను వేర్వేరుగా తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎరువుల తయారీలో ఆసక్తి ఉన్న ప్రజలకు సైతం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా తమ ఇంటి వద్దే ఎరువులను తయారు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, డంపింగ్ యార్డు సూపర్‌వైజర్లు చందు, వినోద్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

హౌసింగ్ సొసైటీ అభివృద్ధి పథంలో నడవాలి

సొసైటీ నూతన అధ్యక్షుడు యూసుపుద్దీన్‌కు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్

ఎర్రగడ్డ, జూన్ 27: ఎన్ఆర్ఆర్ పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలక మండలి ఎన్నికల్లో సెక్యులర్ ప్యానల్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ ప్యానల్ ప్రతినిధులు గురువారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిశారు. పాలక మండలి నూతన కార్యవర్గం అధ్యక్షుడు ఎస్‌కే యూసుపుద్దీన్, ఉపాధ్యక్షుడు చాట్ల ఈలయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమామ్ గోరి, కోశాధికారి సి.సత్యనారాయణ, బోర్డు సభ్యులు ఎంఏ రహ్మాన్, రామ్మోహన్‌రావు, అక్తర్ సుల్తానా, అమృతను ఎమ్మెల్యే మాగంటి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 48 ఏండ్ల చరిత్ర కలిగిన సొసైటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఫయాజ్‌ఖాన్, విజయ సింహ, ఖదీర్, ముక్రమ్, అర్దార్, అజేయ, మేరీ, సునీల్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

ఆర్కేపురం, జూన్ 27: సరూర్‌నగర్‌లోని నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో అగ్నివీర్ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ నందునాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2016 నుంచి ఉచిత శిక్షణ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఆర్మీ, ఎస్ఎస్‌సీ జీడీ, ఆర్పీఎఫ్, ఎస్ఐ, పీసీలుగా ఎంపికయ్యారని చెప్పారు. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు కలను నిజం చేయాలనే ఆకాంక్షతోనే కార్యక్రమం మొదలుపెట్టామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

చదువుకు పేదరికం అడ్డు కావొద్దు

విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సహాయం అందజేస్తున్న దాతలు

మణికొండ, జూన్ 27: చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే ఆలోచనతో దాతలు ముందుకు వచ్చి విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని వీఆర్4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు అన్నారు. మణికొండ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ 10వతరగతిలో ఉత్తమ ఫలితాలు సాదించిన ఎం.మిర్యామి, ఎన్.శిరీష, పూజ చదువు కోసం ట్రస్ట్ సభ్యులు నరోత్తంసింగ్, మర్యాగణపతిరాజు, నిర్మలచంద్ సహకారంతో కళాశాల ఫీజులు చెల్లించామన్నారు. ది సిటిజన్స్ కౌన్సిల్ కార్యదర్శి బి.ఉపేంద్రనాథ్‌రెడ్డి ఉదారతతో ఇంటర్ రెండో సంవత్సరం వి.మహేశ్వరికి, పి.చక్రిలకు ఫీజు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. పూజాసింగ్ మొదటి సంవత్సరం ఫీజు డాక్టగర్ బోగా శ్రీనివాస్ చెల్లిస్తారన్నారు. కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మొహమ్మద్, కోశాధికారి దిలీప్ కక్కడ్, రామసుబ్బారెడ్డి, తబ్రెజ్ హుస్సేన్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బడా వ్యాపారి మేలు కోసమే స్తంభాలు

శంషాబాద్ రూరల్, జూన్ 27: ఓ బడా వ్యాపారి మేలు కోసమే విద్యుత్ అధికారులు స్తంభాలను తన పొలంలో వేస్తున్నారని కోత్వాల్‌గూడ రైతు కూకుంట్ల యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సర్వే నంబర్ 125, 126లో తమ వ్యవసాయ పొలం పక్కనే ఫోర్ట్ గ్రాండ్ వెంచర్ ఉంది. తమ అనుమతి లేకుండా విద్యుత్‌శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జేఎల్ఎం గోపాల్ ఆదేశాల మేరకు ఆ వెంచర్‌లో ఉన్న స్తంభాలను తమ పొలంలో వేస్తున్నారని తెలిపారు. తమకు నష్టం చేసే విధంగా స్తంభాలు వేయడాన్ని తనతో పాటు చుట్టుపక్కల రైతులందరం కలిసి అడ్డుకున్నట్లు తెలిపారు. అక్రమంగా పొలంలో స్తంభాలు వేయిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు

నారాయణగూడ జలమండలి జీఎం రామకృష్ణతో సమస్యలపై చర్చిస్తున్న మహాలక్ష్మి

హిమాయత్‌నగర్, జూన్ 27: అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే సహించేంది లేదని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి అన్నారు. నారాయణగూడ జలమండలి జీఎం రామకృష్ణతో గురువారం సమావేశమయ్యారు. మురుగు, మంచినీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ కొద్దిరోజుల నుంచి పలు బస్తీల్లో మంచినీటి సమస్యతో పాటు మురుగు నీరు సరఫరా అవుతుందన్నారు. జలమండలి సిబ్బంది పనులు సక్రమంగా చేయడం లేదని, కాంట్రాక్టర్లు ప్యాచ్‌వర్క్ చేయకపోవడంతో రోడ్లని గుంతలుగా మారడంతో పాదచారులు, స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. బస్తీలు, కాలనీలు, రోడ్లపక్కన వర్షం నీరు, డ్రైనేజీ నీరు నిల్వ ఉండకుండా, తాగునీటి సరఫరా ఆటంకం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ జలమండలి డీజీఎం సన్యాసీరావు, మేనేజర్ మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, జక్కి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై వినతిపత్రం

జలమండలి ఎండీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్

జూబ్లీహిల్స్, జూన్ 27: రహ్మత్‌నగర్ డివిజన్‌లో ఎక్కువగా ఉన్న బస్తీలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి, సీవరేజీ సమస్యల పరిష్కారానికి అదనపు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కోరారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి ఎండీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డిని గురువారం కలిసి పెండింగ్ పనులతో పాటు కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

సుల్తాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న మైలారం రాజు

శంషాబాద్ రూరల్, జూన్ 27: మండలంలోని సుల్తాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం బీఆర్ఎస్ నాయకుడు మైలారం రాజు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం తృప్తినిచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గణేశ్‌నాయక్, సీఆర్‌పీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు యోగా

ఆర్కేపురం: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సహజ యోగా ధ్యానం శుక్రవారం నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహజ యోగా రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరి కృష్ణ, మాజీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు.

పాఠశాల విద్యార్థులకు చేయూత ఇవ్వాలి


హైదర్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

హిమాయత్‌నగర్, జూన్ 27: ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు చేయూత నివ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి కోరారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదర్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటేందుకు ప్రతి ఏడాది నోట్‌బుక్స్ అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభగల విద్యార్థులకు అవకాశాలు వెన్నంటే ఉంటాయని, విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కార్పొరేటర్ విజయారెడ్డి సూచించారు.

బోనాలకు భద్రత ఏర్పాటు చేయాలి

ఖైరతాబాద్, జూన్ 27: ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో నిర్వహించే వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని మైత్రి, శాంతి కమిటీ సభ్యులు కోరారు. ఖైరతాబాద్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, రాఘవేందర్‌లకు గురువారం వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మైత్రి కమిటీ సభ్యుడు కె.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జంట పీఎస్‌ల పరిధిలో ఏడుగుళ్లు, జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం ఎదురుగా ఉన్న భూలక్ష్మమ్మ, నల్లపోచమ్మ, సప్తమాత, బోలాశంకర్ భక్త సమాజ్ బస్తీలోని నల్లపోచమ్మ ఆలయాల్లో బోనాల ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఇన్‌స్పెక్టర్లను కలిసి వారిలో చెన్నేశ్వర్‌రావు, అనిల్‌కుమార్, పులి సంతోష్, రవీందర్‌కుమార్, అబ్దుల్ సత్తార్, లీలాకృష్ణ, పునీత్, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మైత్రి సభ్యులు

చెత్త బయట పడేయకుండా చర్యలు తీసుకోండి

యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

జూబ్లీహిల్స్, జూన్ 27: సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముండటంతో చెత్త బయటపడేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని జోనల్ కార్యాలయంలో యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని అన్ని విభాగాల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుధ్య ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవీపీను తొలగించి పరిశుభ్ర వాతావరణంతో ఆయా ప్రాంతాలను ఆహ్లాదంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో డీసీ సేవా ఇస్లావత్, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, డీపీఓ వెంకటకిషన్‌రావు, ఎస్ఎస్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించరా!

మాట్లాడుతున్న మాజీ చైర్ పర్సన్ దార్గుపల్లి రేఖ

మణికొండ, జూన్ 27: సమాచారం ఇవ్వకుండా తమ వార్డులో ఎలా పర్యటిస్తారని నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి మండిపడ్డారు. మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్, కమిషనర్ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పర్యటనలు చేస్తున్నారని అన్నారు. ప్రొటోకాల్ పాటించరా అని నిలదీశారు. గతంలో చైర్ పర్సన్‌గా తాను ఉన్న సమయంలో సమాచారం లేకుండా ఏ వార్డుకు వెళ్లలేదన్నారు. కాంగ్రెస్ చైర్‌పర్సన్ కొత్తగా వచ్చినంత మాత్రాన రూల్స్ మారిపోతాయా అని ప్రశ్నించారు. మాజీ చైర్‌పర్సన్ అని చూడకుండా తమకు సమాచారం ఇవ్వకుండా నా వార్డులో ఎలా పర్యటిస్తారని ప్రశ్నించారు.

ప్రైవేటు స్కూళ్ల తీరు మారాలి

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 27: కొన్ని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఉపేక్షించవద్దని విద్యాశాఖ అధికారులను మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం కాటేదాన్‌లోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు.

IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR.
O.S.No.: 489 of 2022
Between:
T.Vemananda Rao S/o. Late Jeetaiah, aged about 54 years, Occ: Business, R/o. H.No. 1-2, Gachibowli Village, Serilingampally Mandal, R.R.District. ... Plaintiff
AND
1) Abraham Lincon S/o. Not known, R/o. Flat No.203, Usha Kiran Nilayam, West End Colony, Gandhamguda, Bandlaguda X Road, Ranga Reddy District.
2) T.Vinod Kumar S/o. Tukkoji, R/o. H.No. 8-3-228/678/1289, Sriram Nagar, Rahamath Nagar, Yousufguda, Hyderabad. ... Defendants
PUBLIC NOTICE
Take notice that the petitioner filed suit in O.S. No. 489/2022 for seeking eviction of the defendants from suit schedule flat and in which you are the defendant No.1. Since you have been avoiding to receive the notice in the suit, the Hon'ble Court permitted the plaintiff take out paper notice to you and accordingly, this notice is being given that O.S. No. 489/2022 posted on 11-07-2024 for your appearance and written statement, if you do not appear on the said date, you would be set ex-parte and ex-parte order would be passed by the Hon'ble Court. Hence, this notice with the permission of the Hon'ble Court.
Sd/- **M.Damodar Reddy,**
Advocate
15-4-90, Osmanshahi, Gowliguda, Hyderabad. **Cell No.: 9848631300**